విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 07 సెప్టెంబరు 2024 8 పేజీలు

జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

విఘ్నాలు తొలిగి విజయాలు చేకూరాలి : ఎంపీ

విశాలాంధ్ర -చిత్తూరు : వినాయక చవితి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావుగారు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగి పోయి విజయాలు సిద్ధిం చాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతో షాలతో. అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. వినా యక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్ర మాలు ప్రశాంతంగా, ఆనందంగా నిర్వహించు కోవాలని విజ్ఞప్తిచేశారు. ప్రధానంగా సహజ సిద్ధంగా మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను వినియోగించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. వినాయక చవితి పర్వదినం సంద ర్భంగా చిత్తూరు జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

.... నేటి నుండి ....



కాణిపాకం బ్రహ్మోత్సవాలు

● సర్వం సిద్ధం చేసిన అధికార యంత్రాంగం

కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఏటా వినాయక చవితి పర్వదినాన ఈ ఉత్సవాలు ప్రారంభమై 21 రోజులు పాటు కొనసాగనున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించారు.

2లో

ఉద్యోగులపై వేధింపులు మానుకోవాలి

● భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

● సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ .రామానాయుడు

విశాలాంధ్ర -చిత్తూరు : ప్రభుత్వ వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై ప్రభుత్వంతో పాటు ప్రజా ప్రతినిధులు వేధింపులను మానుకోవాలన్నారు. ప్రభుత్వ భూములను, ప్రైవేటు వ్యక్తుల భూములను కబ్జా చేసిన వారిపై ప్రభుత్వం ఇంతవరకు చర్యలు ఎందుకు తీసుకోలేదు ఎందుకు అరెస్ట్ చేయలేదని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు ప్రశ్నించారు. భూకబ్జాదారులను అరెస్టు చేయకపోవడాన్ని చూస్తే ప్రభుత్వం పైన ప్రజలకు అనుమానం కలుగు తుందని వాపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గతంలో అధికారులు ఉన్న ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రస్తుత ప్రభుత్వం అవలంబిస్తే గత వైఎస్సార్ సిపి ప్రభుత్వానికి పట్టిన గతే ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. గత ప్రభుత్వ పరిపాలనలో విసిగి చెందిన అన్ని వర్గాల ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వాన్ని గెలిపిస్తే ప్రస్తుత అధికారులు ఉన్న ప్రభుత్వం తప్పు చేసిన వారిని కబ్జా చేసిన వారిని అవినీతికి పాల్పడిన వారిని వారిపై చర్యలు తీసుకోకపోగా అలాంటి వారిని ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసం అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఇప్పటికి అవినీతిపరులను ప్రోత్సహిస్తున్నారని ప్రజలు గుసగుసలు మాట్లాడు కోవడం జరుగుతు న్నదన్నారు. ప్రస్తుతం అధికారంలోకి రావడా నికి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ప్రస్తుత%శీ% ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధిం చిన సీనియర్లను బదిలీ చేయాలన్న ప్రజాప్రతినిధులైన ఎమ్మె ల్యేలు మాటలు లేకుండా, సిఫార్సు లెటర్లు లేకుండా జాయిన్ చేసుకోకపోవడం విడూ రంగా ఉందన్నారు ఎమ్మెల్యేలు లెటర్ ఇస్తేనే జాయిన్ చేసుకోవాలా అనే ప్రభుత్వం జీవో ఎక్కడైనా విడుదల చేసి ఉందా? ఉంటే అది వెలుగులోకి తేవండి ప్రశ్నించారు. ఇలాంటి పోకడ వల్ల గత ప్రభుత్వానికి

2

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● ఉపాధి హామీ పనులను వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

● జడ్పీ సమావేశంలో సభ్యుల డిమాండ్

2

స్వామివారి దర్శనం చేసుకున్న భక్తులకు

కోరినన్ని లడ్డూలు

● భక్తులకు ఆధార్ ప్రామాణికంగా టీటీడీ సేవలు

● డయల్ యువర్ ఈవోలో టీటీడీ ఈవో జె.శ్యామలరావు

తిరుమలలో శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఆధార్ ప్రామాణికంగా టీటీడీ సేవలు అందించేందుకు, కేంద్ర ప్రభుత్వం నుండి ప్రాథమికంగా అనుమతి లభించిందని టీటీడీ ఈవో జె.శ్యామలరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నుండి వెలువడనుందని, తద్వారా దర్శన, వసతి, శ్రీవారి సేవ తదితర సేవలను దుర్వినియోగం చేస్తున్న దళారులను అరికట్టవచ్చని చెప్పారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఈవో భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ,శ్రీవారి భక్తులకు మరింత పారదర్శకంగా లడ్డూ ప్రసాదాలు అందించాలనే లక్ష్యంతో ఆగస్టు 29వ తేదీ నుంచి దర్శనం టోకెన్ లేని వారికి ఆధార్‌తో లడ్డూలను అందించే విధానాన్ని టీటీడీ ప్రవేశపెట్టింది.

వార్త 2లో

కాణిపాకం బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర –చిత్తూరు : భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు తదితర ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీ బందోబస్తు పాటు నిత్యం నిఘా ఉండే విధంగా పోలీసు యంత్రాంగం చర్యలు చేపట్టింది. వినాయక చవితి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించనున్నారు. చవితి పర్వదినాన భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి రానున్న నేపథ్యంలో స్వామివారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఆదివారం స్వామివారి ధ్వజారోహణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. తదుపరి తెప్పోత్సవంతో ఈ ఉత్సవాలు ముగుస్తాయి. బ్రహ్మోత్సవ సందర్భంగా సిద్ధి బుద్ధి సమేతుడైన వరసిద్ధి వినాయక స్వామి రోజుకొక వాహనంలో కాణిపాకం మాడా వీధుల్లో విహరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా కాణిపాకంలో ప్రత్యేక వైద్య శిబిరంతో పాటు, భక్తుల సౌకర్యార్థం చిత్తూరు నుంచి కాణిపాకానికి అదనపు బస్సు సర్వీసులను ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్యం లోపించకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. నిత్యం విద్యుత్ సరఫరా తాగునీటి సదుపాయం ఉండేవిధంగా చర్యలు తీసుకున్నారు. ఉత్సవాలు నేపథ్యంలో కాణిపాకం లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉద్యోగులపై వేధింపులు మానుకోవాలి

(మొదటి పేజీ తరువాయి) అన్ని వర్గాల ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని విమర్శిం చారు. ఇలాంటి పొరపాట్లు లేకుండా అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం అన్ని విధాల ప్రజల మనలను పొంది ప్రజలకు మంచి పరిపాలన కొనసాగిస్తే ప్రజలు హర్షిస్తారని లేకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని తీవ్రంగా విమర్శించారు . ప్రభుత్వ వివిధ శాఖల్లో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులపై రాజకీయ వేధింపులు పిచ్చుక పైన బ్రహ్మాస్త్రంగా ఉందన్నారు . మదనపల్లి ,తంబళ్లపల్లి ,కాళహస్తి, చిత్తూరు, తిరుపతి లో జరిగిన భూ కబ్జాలను కుంభకోణాలను వెలికి తీయడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని , భూ కబ్జాల పై చర్యలు తీసుకోవాలని ఇలాంటి పద్ధతులను మానుకోవాలని ప్రభుత్వానికి సిపిఐ పిలుపునిచ్చింది సమావేశంలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి టి.జనార్దన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర –చిత్తూరు : ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని పలువురు ఎమ్మెల్యేలు జడ్పిటిసి సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే థామస్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారని ఆరోపించారు. ఉపాధి హామీ పనులను వ్యవసాయానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. అనేక చోట్ల వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు లోనవుతు న్నట్లు తెలిపారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ నియోజవ ర్గంలో నాడు నేడు పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని ఆరోపిం చారు. చంద్రగిరి నియోజ కవర్గంలో జరిగిన నాడు నేడు పను లకు సంబంధించి వివరాలను అందివాలని కోరారు.పాకాల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మార్చాలని చిత్తూరు తిరుపతి హైవే ప్రాంతంలో తరచు ప్రమాదం జరుగుతున్నా యని ఈ ప్రాంతంలో ఎక్కడైనా ఒక చోట పీహెచ్ సి ఏర్పాటు చేసి. అంబులెన్స్ ను అందుబాటులో ఉంచాల న్నారు. పూతల పట్టు ఎమ్మెల్యే మురళిమోహన్ మాట్లాడుతూ నియోజవర్గంలో పలుచోట్ల బోర్లు వేశారు గాని విద్యుత్ కనెక్షన్లు లేక నిరుపయోగంగా ఉన్నాయని వెంటనే విద్యుత్ కనె క్షన్లు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తిరు పతి ఎమ్మెల్యే శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతి నియోజ కవర్గంలో గతంలో మంజూరు చేసిన గృహాల సంబంధించి సమగ్ర విరాళాలను అందించాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో టీచర్ల సర్దుబాట సంబంధించి ఉన్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహణ సంబంధించి పింకు బస్సు ద్వారా ప్రాథమికంగా పరీక్ష నిర్వహించిన వారికి వ్యాధి నిర్ధారణ తర్వాత దాని నుండి బయటపడేందుకు పూర్తి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ భరత్, జెసి విద్యాధరి, జెడ్పిసిఓ గ్లోరియా, పలువురు ప్రజాప్రతినిధులు, ఉమ్మడి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కోరినన్ని లడ్డూలు

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ : గత కొన్నేళ్లుగా పలువురు దళారులు లడ్డూల బ్లాక్ మార్కెటింగ్కు పాల్పడుతున్నట్లు గుర్తించాం. తిరుమలలో దళారి వ్యవస్థను అరికట్టి, స్వామి వారిని దర్శించుకున్న ప్రతి భక్తుడికి తగినన్ని లడ్డూలు అందించేందుకు టీటీడీ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా, దర్శనం టోకెన్లు లేనివారికి ఆధార్ కార్డుపై రోజువారి రెండు లడ్డూలను మాత్రమే జారీ చేయాలని టీటీడీ నిర్ణయిం చింది. అలాగే చాలా కాలంగా భక్తులు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ, బయట ప్రాంతాలలో ఉన్న టీటీడీ ఆలయాలు, చెన్నై, బెంగళూరు, వెల్లూరులలోని టీటీడీ సమాచార కేంద్రాలలో లడ్డూల డిమాండ్ ఉన్నప్పటికి మేము పంపలేకపో యాము. ప్రస్తుతం పంపిస్తున్నాం. గత నాలుగు రోజుల్లో దాదాపు 75 వేల లడ్డూలు పంపబడ్డాయి. దీనిని శాశ్వత ప్రాతిపదికన అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.తిరుమలలో దర్శనం టోకెన్లు ఉన్న భక్తులకు ఒక ఉచిత లడ్డూతో పాటు, రూ.50/– ప్రాతిపదికన కోరినన్ని లడ్డూలు (స్టాక్ లభ్యత ఆధారంగా) అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం నిరంతరం జరుగుతుంది.శ్రీవారి భక్తుల నుదుటన పవిత్రమైన "తిరునామం" ధారణ కార్యక్రమం, తిరుమలలోని ముఖ్యమైన ప్రాంతాలలో ఈ రోజు నుండి పునఃప్రారంభిస్తున్నాం.ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్, సిఈ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలి: ఆర్డీవో శ్రీనివాస్

విశాలాంధ్ర – రామకుప్పం : మండల ప్రజలు ఎలాంటి వివాదాలకు తావు లేకుండా సోదర భావంతో భావంతో మెలిగి పదిమందికి ఆదర్శంగా నిలవాలని కుప్పం ఆర్డీఓ శ్రీనివాస్ మరియు రూరల్ సీఐ లు పిలుపునిచ్చారు సోమవారోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ఆవరణలో వివిధ వర్గాలకు చెందిన మతపెద్దలు తదితరులతో పీస్ కమిటీ సమావే శంలో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడానికి పోలీసు ల అనుమతి తీసుకోవాలని అదేవిధంగా సోమవారోత్సవాలు సందర్భంగా అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని అలాంటి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కార్యక్రమంలో కార్యక్రమంలో కుప్పం గ్రామీణ సిఐ మల్లేష్ యాదవ్, తహసిల్దార్ బాబు, ఇంచార్జ్ ఎస్సై నరేష్, మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, నేతలు సీతాపతి , చిన్నికృష్ణ, మహమ్మద్ రఫీ, విజయ్ కుమార్ రెడ్డి , ఆదిల్ బాషా, అవినాష్, సతీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

విశాలాంధ్ర – గూడూరు : మట్టి వినాయకుడిని పూజించడం అంటే ప్రకృతిని ఆరాధించడమేనని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం జనసే నా నాయకులు ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాల్లో ఒకటైన పర్యావరణ పరి రక్షణ చేయాలనే ఉద్దేశంతోనే డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సూచనలతో మట్టి వినాయకుల ప్రతిమలు పంపిణీ చేస్తున్నామన్నారు. విద్యార్థి దశ నుండే పర్యావరణ పరిర క్షణపై పిల్లలకు తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని కోరారు. రోజురోజుకీ పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుం దని మట్టి వినాయకుని ప్రతిమలు పూజించడం ద్వారా, నిమజ్జనం చేయడం ద్వారా పర్యావరణంలో ఇబ్బందులు తలెత్తవన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమల పై అవగాహన కల్పించి పర్యావరణ పరిరక్షణకు మన వంతు బాధ్యత నిర్వర్తించాలని, కులమతాలకతీతంగా అందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పీఏసీ మోహన్, కార్యదర్శులు ఉప్పు సాయి కిరణ్, మట్టింపాటి సనత్, నాయకులు కార్తీక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నపిల్లల ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర – పాకాల : చిన్న పిల్లల ఆహార విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ కృష్ణవేణి తెలిపారు. శుక్రవారం పాకాల మండలంలోని దామల చెరువు సెక్టార్ చెందిన కుక్కల పల్లి అంగన్వాడి కేంద్రం నందు సూపర్ వైజర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసో త్సవాలు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు సంవత్సరముల లోపు వయసు గల పిల్లలకి పౌష్టికాహారం యొక్క ఆవశ్యకత, ఎటు వంటి ఆహారం ఇవ్వాలో వివరించారు. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఎం డి ఉష ,అంగన్వాడీ కార్యకర్తలు టి.పోతక్క జి . సరళ, పి .అన్నపూర్ణ , ఆశా వర్కరు జయలక్ష్మి , గ్రామస్తులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర – కార్వేటినగరం : కార్వేటి నగరంలోని వృద్ధాశ్ర మంలో పళ్లిపట్టుకు చెందిన క్రీస్తు శేషులు ఏ శ్రీరాములు రెడ్డి రిటైర్డ్ హెచ్ఎం మూడవ వర్ధంతి సందర్భంగా రాస్ వృద్ధాశ్రమంలో శుక్రవారం వారి కుమారులు ఏ మోహన్ రాజ్, ఏ చిరంజీవి, ఏ చిట్టి బాబు, కుమార్తె ఏ ప్రసన్నలక్ష్మి వీరి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఆశ్రమం నందు అన్నదానం, పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్త రాష్ట్రం నందు తమ వంతు ఉంటుందని తెలియజేశారు.

నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నాం

– అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి

విశాలాంధ్ర – తిరుపతి: వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిర్వహించే నిమజ్జోత్సవానికి వినాయక సాగర్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నామని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం నగరపాలక సంస్థ, పోలీసు, ఫైర్, ఇతర విభాగాల అధికారులతో కలిసి వినాయక సాగర్ లో జరుగుతున్న ఏర్పాట్లను అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య లు పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుని చవితి వేడుకలను, నిమజ్జనంను విజయవ ంతం చేయాలని అన్నారు. నిమజ్జనానికి వచ్చే వాహనాలు అన్ని క్రమపద్ధతిలో వచ్చేలా చర్యలు చేపట్టాలని అన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో కొలను వద్ద గజ ఈతగాళ్లు జాగ్రత్తగా ఉండాలని, భక్తులు ప్రజలు కొలను లోనికి వెళ్లకుండా చూడాలని అన్నారు. సాగర్ అంతా శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లాలని పారిశుధ్య అధికారులను ఆదే శించారు. తెప్పలను మరోసారి పరిశీలించాలని అన్నారు. సామియానా తదితరాలు ఏర్పాటి చేయాలని అన్నారు. విద్యుత్ దీపాలు మరిన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. విగ్రహాల నిమజ్జనం సమయంలో క్రేన్ల ద్వారా విగ్రహాలను త్వరగా పూర్తి చేసేలా చూడాలని అన్నారు. వాహనాలతో పాటు తెచ్చే పత్రి తదితరాలను ముందుగానే పారిశుధ్య సేకరించి శుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి. రామకృష్ణ ఆచారి, సి ఐ రామ్ కిషోర్, డి. ఈ. విజయకుమార్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, నిమజ్జన కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, సభ్యులు ఆర్.సి. మునికృష్ణ, గుండాల గోపి, ఆకుల సతీష్, ఆనంద్, తదితరులు ఉన్నారు.

వరద బాధితులను ఆదుకోవడంలో సిఎం అభినందనీయం

- వరద బాధితుల సహాయార్థం కేంద్రం ఐదు వేల కోట్లు మంజూరు చేయాలి

- మాజీ కేంద్రమంత్రి చింతామోహన్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : విజయవాడ ప్రాంతంలో వరదలు ముంచెత్తడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరద ల్లోనూ బురదలో అంత వయసులో తిరుగుతూ వరద బాధితుల ను ఆదుకుంటున్నారని, ఇది అభినందనీయమని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ కితాబిచ్చారు. ఆయన శుక్రవారం స్థానిక బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విలేక రులతో మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిం చారు. తెలుగు రాష్ట్రాల్లో వరదల్లో ప్రజలు ఇబ్బందులు పడుతుం టే ప్రధానమంత్రి సింగపూర్లో షికారులు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తనకు చంద్రబాబు నాయుడు మిత్రుడు అయినప్పటికీ ఎన్నో సందర్భాల్లో విమర్శించానని, అయితే వరద బాధితులు ఆదుకోవడంలో చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి, వరద సహా యక చర్యలు అభినందనీయం అన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభు త్వ హయాంలో నాలుగు ప్రధాన ప్రాజెక్టులు తీసుకొచ్చామని చెప్పారు. నిరుద్యోగ సమస్య నిర్మూలనకు బెల్ ప్రాజెక్టు తీసుకొ చ్చామని, అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేశామని, నడికుడి రైల్వే ప్రాజెక్టు పనులు, ఉన్నారు అయితే కేంద్ర ప్రభు త్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఈ నాలుగు ప్రాజెక్టులను కనీసం బారెడు కూడా అభివృద్ధి చేయలేదని చెప్పా రు. అలాగే ఎంటెక్, బీటెక్ చేసిన విద్యార్థులు నేడు నిరుద్యోగ సమస్యతో కూలి పనిచేసుకుంటున్నారని అన్నారు. ప్రతి వస్తువు, నిత్యావసర వస్తవులుపై ధరలు అధికంగా ఉన్నాయని, ధరల నియంత్రణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తమ పార్టీ అధ్యక్షురాలు షర్మిల కూడా వరద పీడిత ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలను ఇతోధికంగా ఆదుకుంటున్నారన్నారు. అవినీతిపరుడైన జగన్ను వెంటనే జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ వరద పీడిత ప్రాంతాల్లో పర్యటించి వరద బాధితులను ఆదుకో వాలని, తక్షణసాయంగా 5000 కోట్ల రూపాయలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తిరుపతి దేవ స్థానం 10 కోట్లు,శ్రీకాళహస్తి దేవస్థానం ఐదు కోట్ల రూపా యలు చొప్పున వరద బాధితులకు అందించి ఆదుకోవాలనికోరారు. కాంగ్రెస్ పార్టీ కూడా తోచిన రీతిలో వరదబాతల ఆదుకుంటు ందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావణన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా చవితి ఉత్సవాలు నిర్వహించుకోవాలి

- ఎస్సై విశ్వనాథ్ నాయుడు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని 28 పంచాయితీలలోవినాయక చవితికి ఉత్సవాలు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు ప్రభుత్వ నియమ నిబంధన లను పాటించాలని ఎస్సై విశ్వనాథ నాయుడు తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో శుక్రవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినా యక చవితి అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్న నిర్వాహకులు ఎస్పీ ఆదేశాలు మేరకు నిబంధనలు అతిక్రమించకుండా చవితి వేడుకలు జరుపుకోవాలన్నారు .వినాయక చవితి వేడుకలు నిర్వహించి ఉత్సవ కమిటీ నిర్వాహకులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో నిబంధనలు విధిగా నిర్వహించాలని ఉత్తర్వులు ఉన్నాయన్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరిం చాలని కోరారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే.. చర్యలు తీసుకుంటామని చెప్పారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకు ండా ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు. ఏ సమస్య ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ముఖ్యంగా వినాయక విగ్రహం ఊరేగింపులు విద్యుత్ లైన్లు నుండి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు. డీజే ఏర్పాటు చేసే వ్యక్తులు విగ్రహాలు ఏర్పాటుకు అతి సమీపంలో ఉన్న ఆవాస ప్రాంతాలకు ఇబ్బందులు కలగుండా చూడాలన్నారు. మండపాలు వద్ద మైక్ అనుమతులు తీసుకొని భక్తి పాటలు మాత్రమే వినిపించాలన్నారు వీలైనంతవరకు ప్రజలు వినాయకుడు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని వెల్లడించారు, ఉత్సవాలలో ఎవరైనా రౌడీ షీటర్ లు ఉండకూడదు నేర చరిత్ర కలిగినవారి పై ప్రత్యేక నిఘా ఉంటుం దన్నారు. మండప స్థలాన్ని ఐదు ప్రభుత్వ శాఖ అధికారులు పరీక్షించి అనుమతి ఇచ్చాకే అక్కడ విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు, అన్య మత ప్రార్థన స్థలాలు ఉన్నచోట్ల ఊరేగింపుల్లో పెద్ద శబ్దాలు చేయరాదన్నారు ఇతరులకు ఇబ్బందులు కలిగించరాదన్నారు దీనిపై ఉత్సవ కమిటీ చవితి వేడుక నిబంధనలు కచ్చితంగా పాటించాలని కోరారు ఈ కార్యక్రమంలో వినాయక చవితి నిర్వహకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి గణపతిని పూజించండి

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు ఎన్సిసి ఆధ్వర్యంలో శుక్రవారం, మట్టి గణపతిని తయారు చేయడము, మట్టి గణపతిని పూజించడం వల్ల కలిగే ప్రయోజనాలు మీద విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఇందులో భాగంగా కళాశాల విద్యార్థులు స్థానిక చెరువు నుండి మట్టిని సేకరించి వినాయక విగ్రహాన్ని తయారుచేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిలో మమేక మవుతూ నేల, నీరు, చెట్టు, పుట్ట తదితర ప్రకృతి శక్తులన్నింటినీ ఆరా ధించడము మన సంస్కృతిలో భాగంగా కొనసాగుతుందని, ఇది మన భారతీయ సంస్కృతి యొక్క గొప్పదనం అని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలలో కాలుష్యానికి కారణమయ్యే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసే విగ్రహాలతో పూజించడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, భారతీయ పండుగల వెనుక పర్యావరణ పరిరక్షణ దాగి ఉందని, మట్టి గణపతిని పూజిస్తాం, పర్యావరణాన్ని కాపాడుతామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరము కళాశాలలో విద్యా ర్థులు, అధ్యాప కులు అందరూ కలిసి మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ బాబు, ఎస్ కార్తీక్, జోగి ప్రసాద్,మీనాతదితరఅధ్యాపకులు,విద్యార్థులుఉత్సాహంగా పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం

- గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని అశోక్ నగర్ , అంబేద్కర్ నగర్ వద్ద ఉన్న అండర్ బ్రిడ్జిలను ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ , ఆర్ అండ్ బి ,పోలీస్ అధికారులు పరిశీలించారు .అలాగే కోర్టు సెంటర్ వద్ద ఇటీవల టిప్పర్ ఢీకొని కూలిపోయిన స్తంభాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడు తూ పట్టణంలో టిప్పర్లు అశోక్ నగర్ అండర్ బ్రిడ్జ్ వద్ద రాకపోకలు సాగించడంతో నిరంతరం ట్రాఫిక్ సమస్య వస్తుందని టిప్పర్లు అంబేద్కర్ నగర్ అండర్ బ్రిడ్జి వైపు రాకపోకలు సాగించేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆదేశించమని వెల్లడించారు అలాగే అంబేద్కర్ నగర్ అండర్బ్రిడ్జి వద్ద నీరు నిలవకుండా రెండు రోజుల్లో మున్సిపల్ ఆర్ అండ్‌బి , రైల్వే అధికారులు పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో పట్టణ సీఐ శేఖర్ బాబు ,నాయకులు బిల్లు చెంచురామయ్య ,రహీం ,వెంకటేశ్వరరాజు ,శివకుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు దాతల చేయూత అభినందనీయం

- గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : విజయవాడలో వరద బాధితులను ఆదుకునేందుకు గూడూరు పట్టణంలో ని పలు అసోసియేషన్లు తమ వంతుగా ఆర్థిక సహాయ చెక్కులను ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్‌కు అందిస్తున్నారు.గూడూరు పట్టణ సమీపం లోని బాలాజీ లెమన్ మార్కెట్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్‌కు వరద బాధితుల సహాయార్థం మార్కెట్ అసోసి యేషన్ తరపున రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కును ఎమ్మెల్యేకి అందజేశారు అలాగే చిల్లీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 50 వేల రూపాయలు చెక్కును ఎమ్మెల్యేకి అందజే శారు.అదేవిదంగా టీడిపి చిట్టమూరు మండల అధ్యక్షుడు గణ పర్తి కిషోర్ నాయుడు లక్ష యాభై వేల రూపాయల చెక్కు ను ఎమ్మెల్యేకి అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ ఏ విపత్తు జరిగిన గూడూరు పట్టణంలో దాతలు వారి వంతుగా సహా యం అందించడం గర్వంగా ఉందని అన్నారు. విజయవాడలో వరద పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని ప్రజలు ఇంకా అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .రెండు మూడు రోజుల్లో నా వంతుగా 5 లక్షల రూపాయల విలువగల బ్లాంక్ కీట్స్ తీసుకువెళ్లి అందిస్తున్నా మని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో తలమంచి సిద్ధారెడ్డి ,పెంచల నాయుడు ,మస్తాన్ నాయుడు ,వెంకటేశ్వరరాజు ,బాల కృష్ణ రాజు, పులిమి శ్రీనివా సులు ,తదితరులు పాల్గొన్నారు .

మండల కేంద్రంలో విగ్రహాల విక్రయాలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండల కేంద్రంలోని నీర్పాకోట మైక్రోటేషన్ వద్ద వినాయక విగ్రహాల తయారీ కేంద్రం నూతనంగా ఏర్పాటు చేయడంతో వినాయక చవితి పండుగ తరుణంలో శుక్రవారం విగ్రహాలు ఏర్పాటు చేయడానికి విరివిగా ఉత్సవ కమిటీ నాయకులు కొనుగోలు చేశారు.చవితి సందడి మొదలయ్యింది. పల్లె, పట్నం తేడా లేకుండా చిన్నాపెద్దా కలిసి జరుపుకునే గణపతి నవరాత్రి ఉత్సవాల కోలాహలం మొదలైంది. తయారీ కేంద్రం వద్ద, మార్కెట్లలో వివిధ రూపాలతో వినాయక విగ్రహాలు కొలువుతీరాయి. రకరకాల ప్రతిమలతో కిటకిటలాడుతు న్నాయి. వినాయక విగ్రహాలకు తయారీ గత 3 నెలల ముందు నుండి విగ్రహాలు తయా రీదారుడు, తయారు చేయడంతో, ఇతర మండలాలకు చెందిన ప్రజలతో పాటు, మండల పరిసర ప్రాంతాల ప్రజలు విగ్రహాలను కొనుగోలు చేయడానికి ఎంతో ఆసక్తి చూపుతు న్నారు. దీంతో గత నెల రోజుల నుంచి విక్రయాలు మొదలయ్యా యి. పండుగ ముందు రోజు ఆ ప్రాంతమంతా కొనుగోలుదారులతో కిటకిటలాడారు, యువకు లలో ఇతరుల కంటే తమ గణేశుడు అందంగా పెద్దగా, ప్రత్యేకంగా ఉండాలని ప్రతి ఒక్క రూ కోరుకుం టారు. వారి ఆసక్తికి తగ్గట్లుగానే ప్రతి ఏటా మార్కెట్లలో రకరకాల వినాయక విగ్రహ ప్రతిమలు దర్శనమిస్తున్నాయి. దీని కనుగుణంగా యువకుల్లో కూడా రెట్టింపు ఉత్సాహంతో కొత్తదనం కోసం ఊర్వతులగుతున్నారు. ప్రజలు ఎక్కడ కూడా వెనకాడకుండా విగ్రహాలు కొనుగోలు చేయడంలో అధిక మొత్తంలో వెచ్చించి విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు. దీంతో పిల్లలలో యుక్త వయసు కలిగిన వారిలో ఆనందానికి అవధులు లేకుండా ఉన్నాయి.

జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత రాబర్ట్‌కు ప్రశంసలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : జిల్లా స్థాయిలో ఉత్తమ టీచర్ గా చిత్తూరులో జరిగిన గురుపూజోత్సవ సమావేశంలో జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్, జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజులు చేతుల మీదుగా అవార్డు గ్రహీత కార్వేటినగరం మండలం డిఎం పురం పంచాయతీ డేరా కండిగలో టీచర్‌గా పనిచేస్తున్న జె రాబర్ట్ కుఉత్తమ అవార్డు ను అందుకోవడం పై ఆ గ్రామస్తులు, క్లస్టర్ పరిధిలోని సిఆర్పి ఉపాధ్యాయులు శుక్రవారం అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పని చేశారని స్నేహభావంతో పాఠ్యాంశాన్ని బోధించేవారని ఎంఈఓ లు విజయ్ కుమార్, పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఉత్తమ అవార్డు గ్రహీత రాబర్ట్ ను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. జె రాబర్ట్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులపై ప్రత్యేక గౌరవం ఉందని పేర్కొన్నారు.. డిఎం పురంసి ఆర్ పి క్లస్టర్ హెచ్ఎం కేశవులు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని శెట్టిపేట పంచాయతీ మేకలచిన్నేపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 2006-07 పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక జరిగింది. విద్యార్థులందరూ ఒకచోట చేరి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ప్రస్తుతం చేస్తున్న పనులను గురించి అందరిని అడిగి తెలుసుకున్నారు. చిన్నతనంలో విద్య నేర్పిన గురువులందరని సమ్మేళన పరిచి వారందరికీ ఘనంగా సన్మానం నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పగలంతా ఆనందంగా గడిపారు పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులుగా విద్య ఉపయోగకర వస్తువులను అందించారు. సహపంక్తి భోజనాలు చేసి పాఠశాలకు తాము ఏమి చేయాలో చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నాగవల్లి ఉపాధ్యాయులు 2006-07 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

డాలర్స్ దివాకర్ రెడ్డి దాతృత్వం

సిఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.10 లక్షలు విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వరదలు విజయవాడ అస్తవ్యస్థం చేశాయని, విజయవాడ పరిసర ప్రాంతాల్లో జనజీవననం అస్తవ్యస్థం అయ్యిందని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదబాధితుల ఆర్తనాదాలు నన్ను తీవ్రంగా కలచివేశాయన్నారు. 75యేళ్ళ వయస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్నారని, నారా లోకేష్ వరద బాధితులకు మేము అండగా ఉన్నామంటూ ధైర్యం చెబుతున్నారన్నారు. నా వంతు బాధ్యతగా 10 లక్షల రూపాయలను సిఎం రిలీఫ్ ఫండ్ కు పంపిస్తున్నట్లు తెలిపారు. సినీరంగంతో పాటు పలు రంగాలకు చెందిన వారు ఆర్థికసహాయం చేస్తున్నారన్నారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ కు 10 లక్షల రూపాయలు అందజేసి గొప్ప మనసు చాటుకున్న డాలర్ దివాకర్ రెడ్డిని పలువురు అభినందించారు.

'మీకు తెలుసా' అవగాహన సదస్సు

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: మండలంలోని నెరబైలు పంచాయతీ మడితాటి వారి పల్లిలో ఎస్‌హెచ్‌జి గ్రూపు సభ్యులందరితో సిసి ఆధ్వర్యంలో కోర్ సంస్థ ఎన్జీవో వాళ్లు "మీకు తెలుసా" హెచ్‌ఐవి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కోర్ ప్రతినిధి తులసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెచ్‌ఐవి పట్ల అవగాహన కలిగి ఉండాలని, హెచ్‌ఐవి అనేది అంటువ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని, సురక్షితం కాని లైంగిక సంబంధాల వల్ల, పరీక్ష చేయని రక్త మార్పిడి వల్ల, శుభ్రపరచని సిరంజుల వేయడం వల్ల, హెచ్‌ఐవి ఉన్న తల్లి నుండి బిడ్డకి హెచ్‌ఐవి వచ్చే అవకాశం ఉందని ఆమె అన్నారు. హెచ్‌ఐవి రాకుండా ఉండాలంటే తప్పనిసరిగా కండోమ్ వాడాలని చెప్పారు. హెచ్‌ఐవి ఉన్న తల్లి డాక్టర్ సలహా మేరకు ట్రీట్మెంట్ చేయించుకోవడం ద్వారా బిడ్డకు హెచ్‌ఐవి రాకుండా చేసే మార్గం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసి, సంఘమిత్ర సంపూర్ణ, అంగన్వాడీ టీచర్, కోర్ ప్రతినిధులు తులసి ,విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఖైరతాబాద్ వినాయకుని లా

శ్రీకాళహస్తిలో కూడా వినాయక ప్రతిమ చేయిస్తా

ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలంగాణ ఖైరతాబాద్ తరహాలో పట్టణంలో కూడా భారీ వినాయకుని విగ్రహం ఏర్పాటు చేస్తామని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. వినాయక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని పిజే చంద్రయ్య శెట్టి కల్యాణ మండపం నందు వినాయక చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సురేంద్ర కుమార్ రెడ్డి వినాయక ప్రతిమలు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఐదు ప్రతిమలతో ప్రారంభించి నేడు స్థానిక నియోజకవర్గంలోనే కాకుండా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో ట్రస్ట్ ద్వారా సొంత నిధులు వెచ్చించి అందించడం అభినందనీయమన్నారు. సురేంద్ర కుమార్ రెడ్డి ఇలా ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తూ, యువత ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండుగ వినాయక చవితి సందర్భంగా వారికి వినాయక ప్రతిమలు పంచడం చాలా గొప్ప గుణమని అన్నారు. అదేవిధంగా వచ్చే ఏడాది నుంచి శ్రీకాళహస్తి లో కూడా ఖైరతాబాద్ వినాయకుని వాలే వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ చెంచయ్య నాయుడు, గాలి మురళి నాయుడు, కామేష్ యాదవ్, లక్కమనేని మధుబాబు, షాకర్ అలీ, టిటిడి ధర్మపరిషత్ ప్రచార సభ్యులు పోతుల రాజకుమార్, కాసరం రమేష్, ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో ముద్దాయి అరెస్ట్

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలం దామలచెరువు సమీపం లోని చెరువు వద్ద మూడు నెలల క్రితం జరిగిన గుర్తు తెలియని వ్యక్తి హత్య కేసులో ముద్దాయిని అరెస్ట్ చేసినట్లు సీఐ మద్దయ్య ఆచారి తెలిపారు. శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ హత్యకు సంబంధించిన వివరాలను సి.ఐ వెల్లడించారుఆయన తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. పాకాల మండలం దామలచెరువు గ్రామపంచాయతీ రాజీవ్ కాలనీకి చెందిన భాస్కరయ్య కుమారుడు చంద్రశేఖర్ జులాయిగా తిరిగేవాడు. ఇతడికి స్కూటర్ దొంగతనాలకు పాల్పడే మదనపల్లె కు చెందిన సూర్య ప్రకాష్‌తో స్నేహం ఏర్పడింది. అప్పటినుండి వీరిరువురు మద్యం సేవిస్తూ జులాయిగా తిరిగేవారు. ఈ నేపథ్యంలో జూన్ నెల 11వ తేదీ దామలచెరువు సమీపంలోని పెదరాయని చెరువు వద్ద ఇరువురు మద్యం సేవించి మద్యం మత్తులో 3 వేల రూపాయల అప్పు విషయంలో గొడవపడ్డారు. ఈ గొడవలో సూర్య ప్రకాష్ బీర్ బాటిల్‌తో చంద్రశేఖర్‌పై దాడి చేయడంతో కోపోద్రిక్తుడైన చంద్రశేఖర్ అక్కడే ఉన్న ఇటుక రాయితో సూర్య ప్రకాష్ ను గట్టిగా కొట్టాడు. దీంతోసూర్యప్రకాష్ కింద పడిపోగా పైకి లేస్తే తనపై మరలాదాడి చేస్తాడని భావించిన చంద్రశేఖర్ పెద్ద రాయితో సూర్య ప్రకాష్ తలపై బాధి హత్య చేసి పరారయ్యాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పాకాల పోలీసులు మృతుడు మదనపల్లికి చెందిన సూర్య ప్రకాష్ గా గుర్తించి తమ దర్యాప్తులో అతడి ని హత్య చేసింది చంద్రశేఖర్‌గా నిర్ధారించుకున్నారు. గురువారం ఉప్పరపల్లి సమీపంలోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద చంద్రశేఖర్ ఉండగా అదుపులోకి తీసుకొన్నారు. తమ విచారణలో తనే నేరం చేసినట్లు చంద్రశేఖర్ ఒప్పుకున్నాడని, ముద్దాయిని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచనున్నట్లు ఆయన తెలిపారు. మృతి చెందిన సూర్య ప్రకాష్‌పై మోటార్ సైకిల్ దొంగతనం కేసులు, తన కన్న తండ్రిపై జరిపిన హత్యయత్నం కేసు ఉన్నట్లు సిఐ తెలిపారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొండంనాడు నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి, గుర్తుగా జ్ఞాపికలను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.కృష్ణయ్యకి ఈ నెల 5న జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎన్నికై జిల్లా కలెక్టర్, తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు చేతుల మీదుగా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ప్రశంసా పత్రము, సన్మానం జరిగింది. ఈ జరిగిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని శుక్రవారం పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎన్నికైన కృష్ణయ్యకి ఉపాధ్యాయ బృందంచే, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ అచ్యుతయ్య, అదే విధంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్కిట్ బ్రాంచ్ మేనేజర్ పవన్ కుమార్‌లు సన్మానించి బహుమతిని అందజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించుటలో వారి యొక్క సహాయ సహకారాలను విరాళా రూపంలో అందించి ఉపాధ్యాయులందరినీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మునిరెడ్డి ఎక్స్ సర్పంచ్ సుబ్బానాయుడుకండ్రిగ, వేణుగోపాల్ రెడ్డి సుబ్బానాయుడుకండ్రిగ, చంగల్రాయిరెడ్డి, వెంకటాపురం, జనార్దన్ రెడ్డి క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్ ప్రదీప్ కుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిబంధనలకు అనుగుణంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలి

విశాలాంధ్ర-తడ: వినాయక చవితి ఉత్సవాలు జరుపుకునే ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా జరుపుకోవాలని సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం తడ పోలీస్ స్టేషన్ ఆవరణలో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకునే ఉత్సవ నిర్వాహకులకు నిబంధనల గురించి వివరించారు. వినాయక చవితి పండుగను ప్రశాంతగా జరుపుకోవాలని నిబంధను అతిక్రమిస్తే చట్టరీత్యా చరలు తీసుకోబడుతుందని హెచ్చరించారు. వినాయక చవితి ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తడ ఎస్సై కొండప నాయుడు పోలీస్ సిబ్బంది మండలం లోని ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న లారీ

విశాలాంధ్ర-నాయుడుపేట: ప్రభుత్వం పేదలకు ఉచితంగా పంపిణీచేసే రేషన్ బియ్యం అక్రమ తరలింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరి స్తుంది. అక్రమంగా వేసిన బియ్యం రవాణా చేసే బియ్యం బకాసురులు సరికొత్త దారుల్లో, సరికొత్త తరహాలో తమ అక్రమదందా కొనసాగిస్తున్నారు. నాయుడుపేట పట్టణపరిధిలో పోలీసులు 30 టన్నుల రేషన్ బియ్యం అక్రమం గా తరలిస్తున్న లారీ, బియ్యంతోసహా స్వాధీనం చేసుకున్న సంఘటన శుక్రవారం నాయుడుపేట పట్టణ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు, నాయుడుపేట పట్టణ పరిధి చెన్నై కలకత్తా 16వ నెంబర్ జాతీయ రహదారి కె.ఎమ్.ఆర్. ఫంక్షన్ హాల్ సమీపంలో ఏపీ 26 టిఎఫ్ 3618 అను నెంబర్ గల లారీనందు 30 టన్నుల రేషన్ బియ్యాన్ని నాయుడుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాబి ఆధ్వర్యంలో నాయుడుపేట అర్బన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యం రాజమహేంద్రవరంలోని రాజనగరంనుండి చెన్నైకు అక్రమముగా తరలిస్తున్నట్లు పోలీస్ దర్యాప్తులో తెలిసింది. దర్యాప్తు నిమ్మిత్తం సదరులారీ, 30 టన్నుల రేషన్ బియ్యాన్ని, సీఎస్ డిప్యూటీ తహసీల్దార్ బి.ఓబయ్యకు పోలీసులు అప్పగించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - తొట్టంబేడు: ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. మండలంలోని, గుండెలి గుంట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు ముని తిరుమలయ్య అధ్యక్షతన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, గణిత ఉపాధ్యాయులు, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కందాటి మునీశ్వర్ రెడ్డి, జీవశాస్త్ర ఉపాధ్యాయులు మల్లెల మస్తాన్ రావులను వారి సేవలను గుర్తించి పాఠశాల యందు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి, భాస్కరయ్య, చెంచయ్య, జయసింహ, శ్రీకర్ రెడ్డి, ఢిల్లీ బాబు, ఎస్ఎంసి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులచే మట్టి వినాయక విగ్రహాలు తయారీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముచ్చివోలులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే పర్యావరణహితమైన పదార్థాలతో మట్టి వినాయక ప్రతిమలు తయారు చేయిం చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పర్యావరణహిత పదార్థాలు మట్టిలో త్వరగా కలిసిపోతాయని, నేల సారానికి హాని చేయవని తెలిపారు. కనుక ప్రతి ఒక్కరూ పర్యావరణహిత వినాయక ప్రతిమలను తయారుచేసి పూజించాలనికోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, సైన్స్ ఉపాధ్యాయులు డాక్టర్ ఎన్. సుబ్రహ్మణ్య శర్మ, నరసింహయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుని పూజిద్దాం..

విశాలాంధ్ర-తొట్టంబేడు: పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుడిని పూజిద్దాం అని తొట్టంబేడు తాహసిల్దార్ యూ. మధుసూదన్ రావు మండల ప్రజలకు సూచిం చారు. వినాయక చవితి సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముందుగా మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ సకల శాస్త్రాలకు అధిపతిగా, బుద్ధికి జ్ఞానానికి ఆరాధ్యుడిగా, ఆటంకాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా ఎంతో భక్తి శ్రద్ధలతో గణనాథుడ్ని హిందువులు ఆరాధి స్తారని తాహసిల్దార్ మధుసూదన్ రావు అన్నారు. జ్ఞానం, లక్ష్య సాధన, నైతిక విలువలు, ప్రకృతి పరిరక్షణ వంటి సుగుణాలను ఈ పండుగ మనకు నేర్పుతుందని చెప్పారు. ఈ గణపతి ఉత్సవాలను ప్రజలందరూ శాంతిసౌభ్రాతృత్వాలు వెల్లి విరిసేలా, ఆనందంతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తలపెట్టిన కార్యాలు నిర్విఘ్నంగా కొనసాగేలా, సుఖశాంతులతో జీవించేలా మండల ప్రజలకు ఆ వినాయకుని దీవెనలు అందాలని తహసిల్దార్ మధుసూధన్ రావు కోరుకున్నారు.

తిరుమల శెట్టి వెంకటరమణ మరణం పార్టీకి తీరనిలోటు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ కార్యకర్త తిరుమల శెట్టి వెంకటరమణ మరణం పార్టీకి తీరనిలోటు అని టిడిపి నాయకులు అన్నారు. శుక్రవారం ఏర్పేడు మండలంలోని మేర్లపాక గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు, చురుకైన కార్యకర్త తిరుమల శెట్టి వెంకటరమణ ఇటీవల ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తిరుమల శెట్టి మృతదేహానికి మేర్లపాక స్వగ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి పార్టీ మీకు అన్ని విధాల అండగా ఉంటుందని టిడిపి నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, పార్టీ నాయకులు జగన్నాథ నాయుడు, పార్లమెంటు ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కేకే రమణ పార్టీ, నాయకులు సదా శంకర్ నాయుడు, గోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నరసింహులు నాయుడు, మునేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేసిన న్యాయవాది

విశాలాంధ్ర-వెంకటగిరి: శుక్రవారం స్థానిక కాశిపేట సెంటర్లోని వినాయకుని ఆలయం వద్ద కవచ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ న్యాయవాది గుండు మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను ఉపయోగించాలని ఇతర విగ్రహాలను ఉపయోగించడం వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవచ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు స్నేహితులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి పాలన అందిస్తోంది

- షాడో ఎమ్మెల్యేగా చెయ్యాల్సిన అవసరం లేదు
- అక్రమాలకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేది లేదు
- ఎమ్మెల్యే పేరు చెప్పి దందాలు చేస్తే సహించం
- సోషల్ మీడియా వదంతులు నమ్మొద్దు
- పాలసముద్రంలో ఎక్కడా అక్రమ రవాణా జరగలేదు
- మీడియా సమావేశంలో భీమినేని చిట్టిబాబు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారదర్శకంగా, ప్రజారంజక పాలన పాలన అందిస్తోందని తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం పరిశీలకులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడు అన్నారు. గురువారం పాలసముద్రం మండల కేంద్రంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై 92 రోజులు అయిందని, క్రమశిక్షణ కు పెద్దపీట వేసి ప్రధానమంత్రి మోదీజీ సహకారం తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జనరంజక పాలన చేస్తున్నారన్నారు. వారి అడుగుజాడల్లో టిడిపి నాయకులు కూడా నడుస్తూ క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని అన్నారు. ఇటీవల పాలసముద్రం మండలంలో ఇసుక, మట్టి తమిళనాడుకు తరలిస్తున్నారని దురుద్దేశపూరితంగా కొందరు పనిగట్టుకుని సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయడం ఖండిస్తున్నామని అన్నారు. కొద్ది రోజుల క్రితం జీడి నెల్లూరులో కొందరు వ్యక్తులు స్థానిక ఎమ్మెల్యే డా. థామస్ పేరు చెప్పుకుని భారీ యంత్రాలతో ఇసుక తరలిస్తుండగా అదే విషయాన్ని ఎమ్మెల్యేకు ఫోన్ ద్వారా తెలియజేశామని అన్నారు. ఎమ్మెల్యే స్పందిస్తూ తమ పేరు చెప్పి అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని అన్నారని అన్నారు. అనంతరం ఈ రవాణాపై జిల్లా పోలీసు, మైన్స్ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. కొందరిని అదుపులోకి తీసుకున్నారన్నారు. దీన్ని వక్రీకరించి పాలసముద్రంలో రాష్ట్ర స్థాయి నాయకుల ఆధ్వర్యంలో ఇసుక దందా అని ప్రచారం చేయడం తప్పుబట్టారు. ఎక్కడైనా పాలసముద్రం మండలంలో టిడిపి నాయకులు అక్రమంగా తమిళనాడుకు ఇసుక, మట్టి తరలించి కోట్లు సొమ్ముచేసుకుంటున్నారని వస్తున్న వార్తలపై నిరూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ విసిరారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో భారీగా జీడి నెల్లూరు నియోజకవర్గం నుంచి ఇసుక తరలిపోతుంటే 27.9.2023వ తేదీ ఎన్జీ ట్రిబ్యునల్‌కు అక్రమ రవాణా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామన్నారు. తమ కేసును సుమోటోగా తీసుకుని విచారణ కు ఆదేశించిందన్నారు. తమ రాజకీయ ప్రయాణంలో క్రమశిక్షణగా సాగుతున్నామని అన్నారు. కొందరు కూటమి లో ఉన్న వ్యక్తులు పార్టీ నిబంధనలు ఉల్లంఘించి తమ స్వలాభం కోసం అసత్యాలు మాట్లాడడం మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి అరుణ నాథన్, పార్లమెంట్ కార్యదర్శి వాసు నాయుడు, పాలసముద్రం మండల బిసి సెల్ అధ్యక్షుడు దాము తదితరులు పాల్గొన్నారు.

ఒకే కుటుంబ సభ్యులకు ఒకే డోర్ నెంబర్లో ఓట్లు ఉండేలా

ఓటరు జాబితాలో మార్పులు చేసుకోవచ్చు

నియోజవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి రామ్మోహన్

విశాలాంధ్ర-సత్యవేడు: ఒకే కుటుంబ సభ్యులు వేర్వేరు డోర్ నెంబర్లో ఉన్న ఓటర్లను ఒకే డోర్ నెంబర్లోకి మార్చుకునే వెసులుబాటు ఉన్నట్టు తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి రామ్మోహన్ చెప్పారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణపై వివిధ రాజకీయ పక్ష నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి రామ్మోహన్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎస్ఎస్ఆర్ 2025 ఓటర్ల జాబితా సవరణ చేపట్టామన్నారు. ఇందులో భాగంగానే ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ 21 వరకు సంబంధిత బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు కూడా చేసుకునే అవకాశం ఉందన్నారు. 2025 జనవరి ఒకటి నాటికి 18 ఏళ్లుపూర్తయ్యే వారందరూ వారి పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవడానికి ఫామ్ 6 దరఖాస్తును సమర్పించాలన్నారు. అలాగే మార్పులు చేర్పులు కోసం ఫామ్ 8, తొలగింపు కోసం ఫామ్ 7 దరఖాస్తును సమర్పించాల్సి ఉందన్నారు. సెప్టెంబర్ 21తో పరిశీలన పూర్తయిన తర్వాత అక్టోబర్ 10 నాటికి ఆన్లైన్ నమోదు కూడా పూర్తి చేయాల్సి ఉందన్నారు. తదనంతరం ఓటు నమోదు, బోగస్ ఏరివేత తదితర అంశాలపై రాజకీయ పక్ష నేతలు కొందరు ప్రస్తావించారు. సరిహద్దు ప్రాంతమైన సత్యవేడులో కొందరు ఓటరుగా నమోదైన వారు తమిళనాడులో కూడా ఓటు హక్కు కలిగి ఉన్నారంటూ బిజెపి నాయకుడు వెంకటేశులు ఎలక్టోరల్ అధికారి దృష్టికి తీసుకొచ్చారు. అలాగే బోగస్ ఓటర్లను ఏరివేయడానికి ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాలని మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు కోరారు. ఈ సమావేశానికి రెవెన్యూ డిటి రవిచంద్రబాబు, సీనియర్ అసిస్టెంట్ సురేష్, డేటాఎంట్రీ ఆపరేటర్లు సుధ, మాధురి, బిజెపి నాయకులు ముని కిష్టయ్య, ఉష, టిడిపి దిలీప్, సిపిఎం విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ బాధిత మహిళలకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-చౌడేపల్లి: విద్యుత్ షాక్ బాధిత మహిళలకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఆర్థిక సాయం చౌడేపల్లి మండలం పెద్ద కొండామర్రి పంచాయతీ కోటూరు గ్రామానికి చెందిన షాహిదాకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రూ. 10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాదంలో షహీదా తీవ్రంగా గాయపడినది ఈ విషయాన్ని సర్పంచ్ జయసుధ నాగభూషణ రెడ్డి, ఎంపీటీసీ షాహీనా హుస్సేన్‌లు కలిసి మాజీ మంత్రి పెద్దిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి నగదు అందించారు. ఈ మేరకు సర్పంచుల సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు నాగభూషణ రెడ్డి, రవి కుమార్ రెడ్డి, ఓబులేసు, హుస్సేన్, మునిగిరి బాబు రెడ్డి, రబ్బాని, మహబూబ్ బాషా, రామ్ బాబు తదితరులు కలిసి అందజేశారు. చౌడేపల్లి మండలం పెద్ద కొండామర్రి పంచాయతీ కోటూరు గ్రామానికి చెందిన షాహిదాకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రూ. 10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాదంలో షహీదా తీవ్రంగా గాయపడినది ఈ విషయాన్ని సర్పంచ్ జయసుధ నాగభూషణ రెడ్డి, ఎంపీటీసీ షాహీనా హుస్సేన్‌లు కలిసి మాజీ మంత్రి పెద్దిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి నగదు అందించారు. ఈ మేరకు సర్పంచుల సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు నాగభూషణ రెడ్డి, రవి కుమార్ రెడ్డి, ఓబులేసు, హుస్సేన్, మునిగిరి బాబు రెడ్డి, రబ్బాని, మహబూబ్ బాషా, రామ్ బాబు తదితరులు కలిసి అందజేశారు.

మట్టి విగ్రహాలను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర-బాలాయపల్లి: మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అని వరసిద్ది వినాయక పాఠశాల ప్రిన్సిపల్ శంకరమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం వరసిద్ది వినాయక పాఠశాలలో మట్టి తో తయారు చేసిన ప్రతిమలు, కెమికల్ మిక్సింగ్ తో తయారైనా ప్రతిమ లతో వచ్చే అనర్ధాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన ప్రతిమలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర-గూడూరు: ఉపాధ్యాయులు దినోత్సవం సందర్భంగా గూడూరు పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల నందు ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకృష్ణ సేవ సమితి అధ్యక్షులు శ్రీ సరస్వతి శిశు మందిరం సహకార దర్శి మయూరి శ్యామ్యాదవ్ పాల్గొని ఉపాధ్యాయులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరందరూ కూడా తల్లిదండ్రులను గౌరవించిన విధంగానే గురువుల్ని గౌరవించాలని, మీరందరూ క్రమశిక్షణతో కూడిన విద్యను గురువుల దగ్గర నుంచి నేర్చుకోవాలని తద్వారా ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మురళి నాయుడు, సనత్ కుమార్ రెడ్డి, రవిచంద్రారెడ్డి, ప్రధానా చార్యులు రంగనాయకులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విజేత హైస్కూల్లో ముందస్తు వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వినాయక చవితి ముందస్తు వేడుకలను శ్రీరామ్ నగర్ కాలనీలోని విజేత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మట్టి వినాయకుని పూజించండి, పర్యావరణాన్ని కాపాడండి అంటూ మట్టి వినాయకుని ప్రతిమను పాఠశాలలోనే తయారుచేసి వినాయకుని ప్రతిమకు 21 రకాల పత్రితో పూజలు నిర్వహించి, వినాయక చవితి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ కాయం సుబ్బరామిరెడ్డి వివరించారు. ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడడం కోసం ప్రతి ఇంట్లోనూ మట్టి వినాయకుని మాత్రమే పూజించి వాటి నిమజ్జనం చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకొని నిమజ్జనం చేయవలసిందిగా ప్రిన్సిపల్ రామ్ ఉమా సింగ్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ పాల్గొని వినాయకుని పూజను నిర్వహించారు.

టిడిపి యాప్ టాప్ స్కోరర్లను అభినందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు మన టీడీపీ యాప్ ద్వారా పార్టీ కంటెంట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లి టాప్ స్కోర్ లో నిలిచినందుకు నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ తమ కార్యాలయం వద్ద సన్మానించి, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పంపించిన ప్రశంసా పత్రాలు అందుకున్న పుత్తూరు టౌన్ ఐటిడిపి స్కోరర్ లను అభినందించిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పుత్తూరు మన తెలుగుదేశం పార్టీ యాప్ ద్వారా పార్టీ కంటెంట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లి టాప్ స్కోరర్ లో నిలిచినందుకు నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలిబాను ప్రకాష్ తమ కార్యాలయం వద్ద సన్మానించి గౌరవ మంత్రివర్యులు కోఆర్డినేటర్ 20వ వార్డు యూనిట్ ఇంచార్జ్ యం.ఈశ్వర్ యాదవ్‌లకు శుభాకాంక్షలు తెలియజేసిన వారు పట్టణ అధ్యక్షులు జి.జీవరత్నం నాయుడులి, ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ ధనపాల్‌లి. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌లి పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను గుర్తించి పార్టీ నాయకులకు మరింత దగ్గర చేస్తోంది అన్నారు.

నెలవల రాజేష్ పుట్టిన రోజును పురస్కరించుకొని

సూళ్లూరుపేటలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సోదరుడు ఐన తెలుగు దేశం పార్టీ నాయకుడు నెలవల రాజేష్ పుట్టిన రోజును పురస్కరించుకొని రక్తదాన శిబిరంను తెలుగుదేశం పార్టీ నేతల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షు డు ఆకుతోట రమేష్, ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో ముందుగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆమె భర్త పార్థసారధితో కలిసి సోదరునికి పుష్పగుచ్చము అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం నెలవల రాజేష్ చేత కేకు కట్ చేయించి ఆయనకు తినిపించారు. ఈ సందర్భముగా తెలుగుదేశం పార్టీ నేతలు కార్య కర్తలు రాజేష్‌ను సన్మానించి సత్కరించారు. అనంతరం రాజేష్ జన్మదినం సందర్భముగా స్థానిక షార్ రోడ్ లోని నందా ఫక్షన్ హాల్ జరిగిన రక్తదాన శిబిరంను ప్రారంభించారు. అక్కడ ముందుగా రాజేష్ చేతుల మీదుగా భారి కేకును కట్ చేసి అందరికి పంచిపెట్టారు, ఇక్కడ కూడా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సమక్షం లో టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రాజేష్ ను సన్మానించి సత్కరించారు. ఇది ఇలా ఉంటే పట్టణ తెలుగుదేశం పార్టీ అదేక్షుడు ఆకుతోట రమేష్ వర్గీయులు మాత్రం ముందుగా వారు తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి నెలవల రాజేష్ కు శాలువాలు కప్పకుండా దానికి బదులుగా నోట్ బుక్స్ ను అందించారు. వాటిని ఎమ్మెల్యే చేతులు మీదుగా పేద విద్యార్థులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నేతలు పచ్చవ మాధవ్ నాయుడు, కుదిరి పెంచలయ్య, ఆలీ తదితరులు పాల్గొన్నారు. నెలవల రాజేష్‌తో పాటు ఆయన కుమారుడు జయదేవ్ పుట్టిన రోజుకూడా ఈ రోజే కావడంతో స్థానిక గణపతి నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జయదేవ్ చేతులు మీదుగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీచేయడం జరిగింది.

ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పండుగ జరుపుకోవాలి

విశాలాంధ్ర-చంద్రగిరి: సర్వ విఘ్నాలను తొలగించే హిందువుల మొదటి పండుగగా పిలువబడే వినాయక చవితి పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని చంద్రగిరి సిఐ సుబ్బరామిరెడ్డి తెలిపారు. వినాయక చవితి సందర్భంగా మండలంలోని ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో పర్యావరణ హితంగా ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలందరికి వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి ఎంతో పవిత్రమైన పండుగ అని, అన్ని విఘ్నాలను, సంకటాలను హరించి విజయాన్ని అందించే వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలందరి ఇంటా విఘ్నాలు తొలగి వారు ఆయు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో, సౌభాగ్యాలతో సిరి సంపదలతో తుల తూగాలని సుహృద్భావ వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని, సహజ రంగులతో తయారు చేసిన మట్టి విగ్రహాలను ఉపయోగిం చాలని, పర్యావరణానికి హాని చేసే కృత్రిమ రంగులతో తయారు చేసిన విగ్రహాలను వాడరాదని, ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడేలా మట్టి వినాయకులనే ఉపయోగించాలని సిఐ హితవు పలికారు. గ్రామాల్లో నిర్వహించుకునే ఈ ఉత్సవాలకు ఏర్పాటు చేసిన మండపాలు మైక్ సెట్లుకు అనుమతి తప్పనిసరి అని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అనుమతి కోరిన వారు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అలాగే పూజలు అనంతరం నిమజ్జన సందర్భంలో ఎలాంటి గొడవలకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్త వహించాలన్నారు. సిఐగా బాధ్యతలు చేపట్టిన గంటల వ్యవధిలో గుంటూరు సమీపంలోని పొన్నూరు పట్టణంలో ఓ వెండి దుకాణంలో జరిగిన చోరీకి సంబంధించి అందిన సమాచారంతో సినీ పక్కిలో గాదంకి టోల్ ప్లాజా వద్ద కారుతో సహ దొంగలను చేజ్ చేసి పట్టుకొని గుంటూరు పోలీసులకు అప్పగించి స్థానిక ప్రజల మన్ననలు పొందిన ఘనత ఆయనకే దక్కింది.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం

విశాలాంధ్ర-తిరుపతి: భారత మాజీ రాష్ట్రపతి, దివంగత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి అందరినీ ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు, అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎస్. సరోజనమ్మ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె తిరుపతిలో ఓ పత్రికా ప్రకటనను విడు దల చేశారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తితో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అంకిత భావంతో పనిచేసిన, పనిచేస్తూ విద్యాభివృద్ధి, విద్యారంగ అభ్యున్నతికై పాటుపడుతూన్న వారితో పాటు వైద్య, సామాజిక, సాంస్కృతిక, ఇతర వృత్తి రంగాల్లో శిక్షణ అందిస్తున్న గురుతర సేవలను కూడా గుర్తించి, రాధాకృష్ణన్ 136వ జయంతిని పురస్కరించుకుని వారికి అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సెప్టెంబర్ 8న ఆదివారం ఉదయం 11 గంటలకు నుండి తిరుపతి మహతి ఆడిటోరియంలో నిర్వహించనున్న గురుపూజో త్సవం కార్యక్రమంలో జీవిత సాఫల్య బంగారు నంది పురస్కారాలు, ఎక్సలెన్సీ పురస్కారాలు, ఉత్తమ గురువు పురస్కారాలతో సత్కరించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని), తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, బిజెపి సీనియర్ నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, శ్వేత మాజీ డైరెక్టర్ భూమన్, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి సిహెచ్ అప్పారావు, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి వి. ఉమ, సినీ హీరో నరేన్ తేజ్, తదితరులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. తిరుపతి వాసులతోపాటు పరిసర ప్రాంత ప్రజలు కూడా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేసుకున్నారు.

మూసివేత దిశగా లాయల్ టెక్స్‌టైల్

విశాలాంధ్ర-నాయుడుపేట: నాయుడుపేట మండ లం మేనకూరు ప్రత్యేక పారిశ్రామిక వాడలో ఉన్న ప్రముఖ టెక్స్‌టైల్ పరిశ్రమ లాయల్ లాకౌట్ దిశగా పయనిస్తుంది. వందలాదిమంది కార్మికులు పరిశ్రమ మూసివేస్తే వీధిన పడతామన్నారు. సుమారు 600 మంది కార్మికులు ఈ కర్మాగారం నందు విధులను నిర్వహిస్తూ ఉండే వారు. ఐదు డిపార్ట్‌మెంట్లుగా పని చేస్తున్న కార్మికులను ఇప్పటికే మూడు డిపార్ట్‌మెంట్ కార్మికులను విధుల నుంచి తొలగించారు అని కార్మికుల ఆరోపిస్తున్నారు. మిగిలిన రెండు డిపార్ట్మెంట్ల కార్మికులను రేపటినుండి పరిశ్రమ లాకౌట్ చేస్తున్నాము మీరు పనికి రావద్దు అనడంతో కార్మికులు ఆగ్రహంతో పరిశ్రమ ప్రధాన గేటు వద్ద నిరసనకు దిగారు. విషయం తెలుసుకున్న నాయుడుపేట మండల తాసిల్దార్ పరిశ్రమ వద్దకువచ్చి, కార్మికులకు న్యాయం చేస్తానని తెలిపారు. సోమవారం లాయల్ పరిశ్రమ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి చట్ట ప్రకారం ప్రకారం రావలసిన అన్ని వారికి ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో మహిళా కార్మికులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ముకుందా, జయచంద్ర, కార్మికులు దీప, చాందిని, మౌనిక, అరుణ, సుశీల, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోండి

గూడూరు డిఎస్పీ రమణ కుమార్

విశాలాంధ్ర-గూడూరు: సొసైటీ ప్రాంతం లో ఉన్న రోటరీ భవన్‌లో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పండుగలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను పాటించాలని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. అనంతరం కమిటీ సభ్యులకు పలు సూచనలు, సలహాలను తెలియచేశారు. ఈ సమావేశంలో సిఐలు కిషోర్ బాబు, శేఖర్ బాబు, శ్రీనివాస్, ఎస్ఐలు శ్రీహరి బాబు, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

10న ఎస్వీపి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా

- ఇన్‌చార్జి కమిషనర్ ఆర్.లలిత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, సీడ్‌ఆఫ్, డి.ఆర్.డి.ఎ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి లోని ఎస్వీపి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నందు 10-09-2024 అనగా మంగళవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రము 3 గంటల వరకు జాబ్ మేళా నిర్వహించబడునని తిరుపతి జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఆర్.లోకనాథం, ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ ఆర్.లలిత ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీ లైన డైకిన్ ఎయిర్ కండిషనర్ కంపెనీ, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, డిక్సన్ టెక్నాలజీస్, కోల్మాన్ సర్వీసెస్, అపోలో ఫార్మసీ, కోల్గేట్, అమెజాన్ వేర్హౌస్ తదితర కంపెనీలలో ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించ బడతాయన్నారు. పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా బీటెక్ లేదా ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణులైన యువతీ యువకులు అర్హులని తెలియజేశారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు ఆధార్ కార్డు జిరాక్స్, విద్యార్హతకు సంబంధించిన సర్టిఫికెట్స్ జిరాక్స్, బయోడేటా ఫామ్‌తో జాబ్ మేళాకు హాజరు కావాలన్నారు. అదేవిధంగా క్రింద ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా నమోదు చేసుకోవలెనని తెలియజేశారు. రిజిస్ట్రేషన్ లింకు: హెచ్‌టిటిపిఎస్:// ఎస్‌హెచ్‌ఓఆర్‌టియుఆర్‌ఎల్.ఎట్/ డిపిఎండిక్యూ. మరిన్ని వివరములకు 7989509540, 8919889609 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ అవకాశమును నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగము చేసుకోవాలని ఇన్చార్జి కమిషనర్ ఆర్.లలిత తెలియజేశారు.

విజయవాడ వరద బాధితుల కోసం రూ:1,01,616 విరాళం పంపిన పిపిఎస్ ఏపిఎన్జీజీఓస్ సంస్థలు

విశాలాంధ్ర-పలమనేరు: విజయవాడ నందు సంభవించిన వరద విపత్తును అధికమించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సహాయక చర్యలకు మద్దతుగా, పలమనేరు పరిరక్షణ సమితి మరియు ఏపీఎన్జీజీవోస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 67 మంది సభ్యుల సహకారంతో దాతలు అందించిన ఒక లక్ష ఒక వెయ్యి ఆరు వందల పదహారు రూపాయలను ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి స్థానిక స్టేట్ బ్యాంక్ నందు శుక్రవారం జమ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్జీవో హోం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. విపత్తు వల్ల ఛిద్రమైన ప్రజా జీవనం పునరుద్ధరణ ప్రభుత్వానికే కాక, సమాజంలో ప్రతి పౌరుడు సామాజిక బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం పిళ్ళై, ఏపీఎన్జీజీవో సంఘం అధ్యక్షుడు ఆనందబాబు, పిపిఎస్ కార్యదర్శి నరసింహులు, ఎన్జీవో కార్యదర్శి జయమ్మ, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరి, జిల్లా అధ్యక్షుడు రమణ, గంగవరం మండల అధ్యక్షుడు దామోదర్ నాయుడు, ఇంకనూ పిపిఎస్ సభ్యులు విజయ్ కుమార్, సన్నీరాజు, నారాయణ, దొరస్వామి నాయుడు,పొన్ముడి, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

ఏరియా హాస్పిటల్ నందు పారిశుద్ధ్య కార్మికులు మెరుపు సమ్మె

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు ఏరియా ఆసుపత్రి నందు పారిశుద్ధ్య పని చేస్తున్న కార్మికులకు ఆరు నెలలుగా వేతనాలు రాలేదని నిరసనగా ఏరియా హాస్పిటల్ ముందు శుక్రవారం కార్మికులు సమ్మె నిర్వహించారు. వీరికి సిఐటియు జిల్లా అధ్యక్షులు గిరిధర్ గుప్తా. వ్యవసాయ కార్మిక జిల్లా కార్యదర్శి ఓబుల్ రాజు. ఐద్వా జిల్లా కార్యదర్శి భువనేశ్వరి. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ లు సమ్మెకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కార్మికులకు జరిగిన అన్యాయాన్ని ఖండిస్తూ ఆసుపత్రి నందు విధులు నిర్వహించకపోతే పారిశుద్ధ్య లోపం ఎక్కువ ప్రమాదం ఉందని దీనివల్ల పేషెంట్లు అనారోగ్యంతో ప్రాణాలు వదిలి పరిస్థితులు వస్తాయని దీని దృష్టిలో పెట్టుకొని కాంట్రాక్టర్లు వెంటనే పారిశుద్ధ కార్మికులకు జీతాలు ఇప్పించి వారి ద్వారా పనులు చేయించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు మాట్లాడుతూ జీతాలు పడేంత వరకు సమ్మె కొనసాగిస్తామని విధులకు హాజరు కామని స్పష్టం చేసారు. అనంతరం సూపరింటెండెంట్ మమతారాణి మరియు ఆర్ఎంఒ శారదకి సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. అనంతరం కార్మికులుఈ కార్యక్రమంలో అధ్యక్షులు దేవ, కార్యదర్శి లోకేష్, లత, గీత, శ్యామల, సుజాత, సుజాత, అశ్విని, నాగమ్మ, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టియు ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం

విశాలాంధ్ర-తిరుపతి: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టియు) ఆధ్వర్యంలో స్థానిక బైరాగి పట్టెడలోని ఎస్టియు భవనంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి పశ్చిమ రాయలసీమ మాజీ శాసన మండలి సభ్యులు కత్తి నరసింహారెడ్డి సమావేశంలో మాట్లాడుతూ అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి విశిష్టమైనదని తెలిపారు. సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే అన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో నడవడంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమైనదని అన్నారు. అదేవిధంగా కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి ప్రముఖ రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణులు కోట పురుషోత్తం మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం పుస్తకాలు చదువుతూ తమ జ్ఞానాన్ని మరింతగా పెంచుకొని కొత్త విషయాలను విద్యార్థులకు అందిస్తూ వారికి చదువుతోపాటు విలువలతో కూడిన విద్యను జీవితంలో ఎదురయ్యే సమస్యలను సాధించే దృఢమైన సంకల్పాన్ని కలిగించే దిశగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసినటువంటి తిరుపతి అర్బన్ మండల విద్యాశాఖ అధికారి బాలాజీ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి గొప్ప వన్నె తీసుకుని వచ్చినటువంటి ఆదర్శ ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులను మంచి పౌరులుగా తయారుచేసే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. అదేవిధంగా మరో అతిథి ఎస్ వి ఆర్ట్స్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ పద్మిని మేడం కార్యక్రమానికి విచ్చేసి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ, మంచి అలవాట్లు నేర్పించాలన్నారు. అనంతరం కార్యక్రమంలో 2010 డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించి తిరుపతి నగరపాలక సంస్థ నందు పనిచేస్తున్నటువంటి 50 మంది ఉపాధ్యాయులను మరియు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించిన పి.మురళీకృష్ణ, జి.దేవరాజులు నాయుడు లను ఎస్టియు ఆధ్వర్యంలో అతిథుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు ధనుంజయులు నాయుడు, హరి ప్రసాద్ రెడ్డి, జగన్నాథం, మురళీకృష్ణ, మునికృష్ణ నాయుడు, శ్రీనివాసన్, రమేష్ నాయక్, రేణుకాదేవి, ద్రాక్షాయని, జ్యోతి, శారదవేణి, ప్రమీల, ధనలక్ష్మి,మనోహర్, ప్రవీణ్ వెంకటేష్, నవీన్ కుమార్, వినోద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'గో గ్రీన్ విత్ మట్టి గణేశ'

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నందు బోటనీ డిపార్ట్మెంట్ వారు "గో గ్రీన్ విత్ మట్టి గణేశ" అనే పేరుతో ఎకో ఫ్రెండ్లీ వినాయక చవితి పూజతో పాటు వినాయకునికి సమర్పించే 21 రకాల పత్రుల వైద్య విలువలతో ఒక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టి వినాయకుడిని ప్రతిమను వివిధ రకాల విత్తనాలతో మట్టి వినాయకుడిని రూపొందించి 21 రకాల పత్రిని సమర్పించి పూజించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి కోటేశ్వరయ్య జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ వినాయక చవితి ప్రకృతి ఆరాధనను నేర్పిస్తుందని ప్రకృతి నుండి ఔషధ గుణాలను వివరిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా 21 రకాల పత్రిని విద్యార్థులు ప్రదర్శిస్తూ వాటి ఔషధ గుణాలను సందర్శ కులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బోటనీ డిపార్ట్మెంట్ అధ్యాపకులు పద్మావతి, డాక్టర్ సుజన, మరియు డాక్టర్ కోటేశ్వరరావు మరి ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

వేలం ద్వారా దామలచెరువు గ్రామపంచాయతీకి రూ.4.26 లక్షల ఆదాయం

విశాలాంధ్ర-పాకాల: మండలంలోని దామలచెరువు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన వేలం ద్వారా పంచాయతీకి రూ.4.26 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఈఓఆర్డి మాలతి తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలోని ఏడు నెలల కాలానికి వేలం నిర్వహించగా వారపు సంత 3,06,000 రూపాయలు ప్రైవేట్ బస్టాండ్ 1,06,000 రూపాయలు పంచాయతీ అద్దె గదులు 10,300 రూపాయలు, కొబ్బరి చెట్ల ఫల సాయం 4400 రూపాయలకు గుత్తే దారులు వేలం పాడి దక్కించుకున్నారన్నారు. ఈ వేలం ద్వారా పంచాయతీకి 4.26 లక్షల రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత, ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి ఢిల్లీ బాబు, టిడిపి నాయకులు కోటేశ్వర్ నాయుడు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఎదుట మహిళల శాంతియుత నిరసన



విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నారాయణ వనం మండలం శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద కోనేటి ఆదిమూలం మీద వచ్చిన అభియోగాన్ని ఖండిస్తూ శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సుమారు రెండు గంటల పాటు మండలంలోని మహిళలు స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట శాంతియుతంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సుమారు 45 సంవత్సరాల పాటు రాజకీయంలో ఉన్న మచ్చలేని నాయకుడిగా ఎదిగానని గుర్తు చేశారు.అయితే ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికి వచ్చే సమయంలో మాజీ మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బాగోతాలను బయటపెట్టి తెలుగుదేశం పార్టీలో చేరడంతోనే కక్ష సాధింపు మొదలైందని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా సత్యవేడు నుంచి ఆదిమూలం నిలబడి ఎంతోమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుగుదేశం లోనే మరొక గ్రూపు అన్ని కలిసి ఇతనిపై ముకుమ్మడిగా కుట్రలు చేసి ఓడించడానికి సత్యవేడు విధాల ప్రయత్నాలు చేసినా చివరకు ఆయన టిడిపి ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగిందన్నారు. ఎన్ని కుట్రలు చేసినా చిక్కని ఆదిమూలం భవిష్యత్తును నాశనం చేయాలన్న ఉద్దేశంతో కేవీపీ పురం మండలానికి చెందిన వరలక్ష్మిని ఉపయోగించుకొని ఎమ్మెల్యేను దెబ్బతీశారన్నారుఎమ్మెల్యే పై పక్కాగా స్కెచ్ వేసి అతన్ని ట్రాప్ చేసి వరలక్ష్మి అనే మహిళ కనీసం సెల్ఫోన్ కూడా తీసుకోలేని స్థితిలో ఉన్న ఆమె పెన్ కెమెరాతో వీడియోలు తీసి వాటిని బహిర్గతం చేశారంటే ఆమె వెనకాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెద్ద రామచంద్ర రెడ్డి అలాగే సత్యవేడు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కొంతమంది నాయకులు అందరూ కలిసికట్టుగా కుట పన్ని ఈ దారుణానికి వడిగట్టాలన్నారు. సాధారణంగా మహిళలు అంటేనే గౌరవించే ఎమ్మెల్యే ఆదిమూలంను రాజకీయంగా దెబ్బతీయడానికి ఇంత కుట్ర పన్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్రముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు పూర్తిస్థాయిలో జరిగిన కుట్రపై విచారణ జరిపి నిజాన్ని నిగ్గు తేల్చాలని కోరారు. ఈ కుట్రలో ప్రేమేమున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులను బయటపెట్టాలని కోరారు. సుమారు రెండు గంటల పాటు శాంతియుతంగా ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజీవ్ నగర్ అక్రమాలపై 'రీ సర్వే'

- ప్రతి పంచాయతీకి రెండు కోట్లు
- అవినీతిని ఉపేక్షించేది లేదు
- శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాజీవ్ నగర్ భూ అక్రమాల సమగ్ర సర్వేపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో 'రీ సర్వే' చేపట్టబోతున్నట్లు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడినవారెంతటివారైనా వదిలి పెట్టేది లేదంటే హెచ్చరించారు. స్థానిక పిఆర్ అతిథిగృ హంలో ఎమ్మెల్యే శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాజీవ్ నగర్ లో జరిగిన ప్రతి అక్రమాన్ని వెలిగి తీసేంతవరకు అణువణువు క్షుణ్ణంగా గాలిస్తామని తెలిపారు.ఓ రెస్టారెంట్ వేదికగా మాజీ ఎమ్మెల్యే ఎన్నికలకు ముందు మాజీ రెవెన్యూ అధికారుల సంతకాలు, సీళ్ళతో జారీ చేసిన పట్టాలన్ని టిని రద్దు చేస్తామని స్పష్టం చేశారు. రాజీవ్ నగర్‌లో నిజమైన అర్హులు ఉంటే ఆర్డిఓ, తహశీల్దార్ ల వద్ద ఫిర్యాదులు చేయొ చ్చని సూచించారు. 'ఒక్కరికి ఒకే ప్లాట్' అన్న నినాదంతో రాజా నగర్ లో సమగ్ర సర్వే చేపడుతున్నామనీ, నా మానస పుత్రికగా భావిస్తున్న రాజీవ్‌న గర్‌పై అక్రమార్కులు చేయివేస్తే వారి అంతు చూస్తానని హెచ్చరించారు. శ్రీకాళహస్తి పట్టణం లో మురుగు నీటి వ్యవస్థను మెరుగుప రిచేం దుకు తక్షణ కర్తవ్యం గా రూ.50 లక్షల వ్యయంతో పూడికతీత పనులు చేపట్టామని వివ రించారు. గడిచిన 70 రోజుల కాలంలోనే శ్రీకాళహస్తికి 1.80 కోట్లు నష్ట నివారణ చర్యలు చేపట్టానని చెప్పారు. ప్రతి పంచా యతీకి రెండు కోట్లు నిధులు కేటాయించి రోడ్లు, మురుగునీటి వ్యవస్థ మెరుగుకు చర్యలు చేపడతామని అన్నారు. వైసిపి నాయకులు వ్యభిచార గృహంగా మార్చిన పీఆర్ అతిథి గృహాన్ని ఆధునీకరించి అక్కడ నుంచే పాలన సాగించేలా మెరు గులు దిద్దినట్లు వివరించారు. శ్రీకాళహస్తిలో సరికొత్త ట్రాఫిక్ వ్యవస్థ అమలు చేయబోతున్నామనీ, ప్రారంభ దశలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా ప్రజలు పెద్ద మనసుతో సహకరిం చాలని కోరారు. సంక్షేమ వసతి గృహాలను బాగు చేసే ప్రక్రియను ప్రతిష్టాత్మ కంగా తీసుకుంటాననీ, ఇప్పటికే సమీకృత బాలుర వసతిగృహం, బీసీ బాలి కలు ఎస్సీ బాలికల వసతి గృహాల్లో తన సొంత నిధులతో మరమ్మత్తు పనులు పూర్తి చేయించానని చెప్పారు. పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో మాదకద్ర వ్యాల నివారణకు కృత నిశ్చయంతో ఉన్నామనీ, మత్తు పదా ర్థాలు విక్రయించే వారి జాబితా తన వద్ద ఉందనీ, వారి ఆట త్వరలోనే కట్టిస్తానని స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు శాంతియుతమైన వాతావరణంలో ఆనందో త్సాహాల మధ్య చవితి వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. శ్రీకాళ హస్తి ఆర్డిఓ రవిశంకర్ రెడ్డి, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో.. కొలువుదీరిన తమలపాకు వినాయకుడు..!

- 10 అడుగుల ఎత్తు.. 7 అడుగుల వెడల్పు..
- విగ్రహ తయారీలో 10వేల తమలపాకులు
- అడవిలో కొలువు దీరినట్టుగా అందమైన సెట్టింగ్
- భక్తులను ఆకట్టుకునేలా సిద్ధం చేసిన కార్మికులు

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : ప్రతి ఏటా రకరకాల ఆకృతులతో వినాయకుడిని తయారు చేయించడం.. అందమైన సెట్టింగులతో వినాయకుని మండపాన్ని అలంకరణ చేయించడం చెవిరెడ్డి ప్రత్యేకత.. గత 12ఏళ్లుగా ప్రతి ఏటా వినాయకచవితికి వినూత్న రీతిలో వినాయక ప్రతిమను భక్తుల సందర్శనార్థం ఏర్పాటు చేయిస్తున్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా సరికొత్తగా తమలపాకుల వినాయకుని ప్రతిమను తయారు చేయించారు చెవిరెడ్డి. వినాయక చవితి పర్వదినాన తమలపాకుల వినాయకునికి ప్రత్యేక పూజలు ఆయన నిర్వహించనున్నారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలో ప్రత్యేక ఆకర్షణతో తమలపాకుల వినాయకుడు కొలువు దీరాడు. తమలపాకు వినాయకుని చుట్టూ కృత్రిమంగా అందమైన అడవి ఏర్పాటు చేసి ఇరువైపులా నెమళ్లను కూడా అమర్చారు. భక్తులను ఆకట్టుకునేలా తమలపాకు వినాయకుని ప్రతిమను ఎంతో అందంగా తయారు చేశారు. సినీరంగం నుంచి వచ్చిన కార్మికులు. 10 అడుగుల ఎత్తు, 7 అడుగుల వెడల్పు, 10వేల తమలపాకులతో వినాయకుని ప్రతిమను తీర్చారు. అలాగే మఱ్ఱిచెట్టు ఊడలు, పచ్చటి తీగలతో అడవి మధ్యన తమలపాకు వినాయకుడు కొలువు దీరియున్నట్లుగా సెట్టింగ్ చేశారు. ఎంతో విశిష్టత కలిగిన తమలపాకు వినాయకుని దర్శనార్థం భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

తిరుమలలో భక్తులకు తిలక ధారణ ప్రారంభించిన టిటిడి ఈవో

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: తిరుమలలో శ్రీవారి భక్తులకు తిలక ధారణ కార్యక్రమాన్ని టిటిడి ఈవో జె.శ్యామల రావు శుక్రవారం ప్రారంభించారు. తిరుమల ఏటీసీ సర్కిల్ వద్ద ఈవోకు, భక్తులకు శ్రీవారి సేవకులు తిలక ధారణ చేశారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, తిరుమలలో భక్తులకు తిలక ధారణ కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీవారి సేవకులు తిరుమలలోని ఏటిసి, సుపథం, శ్రీ వరాహస్వామి ఆలయం, కళ్యాణకట్ట, విక్యూసి 1 మరియు 2 ల వద్ద నిరంతరాయంగా తిలక ధారణ చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈఓ వీరబ్రహ్మం, సివిఎస్ఓ శ్రీధర్, సిపిఆర్ఓ డాక్టర్ టి.రవి, పిఆర్ఓ (ఎఫ్ ఏసి) కుమారి పి.నీలిమ, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

దర్శించండి తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానము, కాణిపాకం

ఆహ్వాన పత్రిక

బ్రహ్మోత్సవములు 07-09-2024 నుండి 27-09-2024 వరకు

కాణిపాకం, ఐరాల మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

Email: kanipakam_eo@yahoo.com www.srikanipakadevasthanam.org

Enquiry: 08573 - 281540, 281747 Accomodation: 281640, 281222 Annadanam: 281112

07-09-2024 శనివారము	వినాయక చవితి	15-09-2024 ఆదివారము రాత్రి	అశ్వ వాహనము
08-09-2024 ఆదివారము ఉదయం	ధ్వజారోహణము	16-09-2024 సోమవారము సాయంత్రం	ధ్వజావరోహణము
08-09-2024 ఆదివారము రాత్రి	హంస వాహనము	17-09-2024 మంగళవారము రాత్రి	అధికార నంది వాహనము
09-09-2024 సోమవారము ఉదయం	నెమలి వాహనము	18-09-2024 బుధవారము రాత్రి	రావణబ్రహ్మ వాహనము
09-09-2024 సోమవారము రాత్రి	బంగారు నెమలి వాహనము	19-09-2024 గురువారము రాత్రి	యాళి వాహనము
10-09-2024 మంగళవారము రాత్రి	మూషిక వాహనము	20-09-2024 శుక్రవారము రాత్రి	విమానోత్సవము
11-09-2024 బుధవారము ఉదయం	బంగారు చిన్న శేషవాహనము	21-09-2024 శనివారము రాత్రి	పుష్ప పల్లకి సేవ
11-09-2024 బుధవారము రాత్రి	బంగారు పెద్ద శేషవాహనము	22-09-2024 ఆదివారము రాత్రి	కామధేను వాహనము
12-09-2024 గురువారము ఉదయం	చిలుక వాహనము	23-09-2024 సోమవారము రాత్రి	సూర్యప్రభ వాహనము
12-09-2024 గురువారము రాత్రి	వృషభ వాహనము	24-09-2024 మంగళవారము రాత్రి	చంద్రప్రభ వాహనము
13-09-2024 శుక్రవారము రాత్రి	గజ వాహనము	25-09-2024 బుధవారము రాత్రి	కల్పవృక్ష వాహనము
14-09-2024 శనివారము ఉదయం	రథోత్సవము	26-09-2024 గురువారము రాత్రి	పూలంగి సేవ
15-09-2024 ఆదివారము రాత్రి	తిరు కళ్యాణం	27-09-2024 శుక్రవారము రాత్రి	తెప్పోత్సవం

దేవస్థానము నందు ఈ క్రింది తెలిపిన శాశ్వత స్కీములు ప్రవేశపెట్టడమైనది

1.శాశ్వత ఉచిత ప్రసాద స్కీము రూ.1,116/- ఆపైన ఎంతైనా
2.శాశ్వత నిత్యాన్నదాన పథకము రూ.1,116/-లు ఆపైన ఎంతైనా
3.శాశ్వత గణపతి హోమం రూ.10,000/-లు (10 సంవత్సరములు మాత్రమే)
4.శాశ్వత అభిషేకము రూ.7,500/-లు (10 సంవత్సరములు మాత్రమే)
5.శాశ్వత నిత్యార్చన రూ.2,500/-లు (10 సంవత్సరములు మాత్రమే)
6.శాశ్వత పూజ రూ.2,500/-లు (10 సంవత్సరములు మాత్రమే)
7.శాశ్వత కళ్యాణోత్సవము రూ.15,116/-లు (10 సంవత్సరములు మాత్రమే)
8.శాశ్వత ఊంజల్ సేవ రూ.7,500/-లు (10 సంవత్సరములు మాత్రమే)

దేవస్థానము నందు ఈ క్రింది తెలిపిన సేవలు క్రొత్తగా ప్రవేశపెట్టబడినవి

1) సహస్ర నామార్చన -రూ 1,000/- (ఇద్దరికి మాత్రమే) 2) ఉదయాస్తమయ సేవ -రూ 1,00,000/- (10 సంవత్సరాలు మాత్రమే, ఇద్దరికి మాత్రమే)

కానుకలు చెల్లించవలసిన బ్యాంకు వివరములు

State Bank of India Kanipakam Branch IFSC CODE: SBIN0010105 SRI SIDDI VINAYAKA GOSAMRAKSHANA TRUST Saving Account No: 39570342912	Union Bank Of India, Kanipakam Branch IFSC CODE: UBIN0813613 Accoomodation Trust Account No: 136110011000005	Union Bank Of India Kanipakam Branch IFSC CODE: UBIN0813613 General Account No: 136110011000001	Union Bank Of India Kanipakam Branch IFSC CODE:UBIN0813613 Annadanam Account No: 136110011000002

శ్రీ పట్టెం గురు ప్రసాద్ B.Com. కార్యనిర్వహణాధికారి మరియు డిప్యూటీ కమిషనర్

భక్తులకు మనవి: బ్రహ్మోత్సవములలో శ్రీ స్వామి వారిని దర్శించి, తరించి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు.

తమరాకకై ఎదురుచూచువారు: కాణిపాకం ఆలయ ఉభయదారులు, పరిసర గ్రామస్థులు మరియు దేవస్థానము సిబ్బంది